www.spmvv.ac.in

SPMVV IN NEWS

OCTOBER,2026

VOLUME 3, ISSUE 10

శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయ పరిధిలోని గృహ విజ్ఞాన శాస్త్ర విభాగం







తిరుపతి సెప్టెంబర్ 28 (కురుక్షేత్రం ప్రతినిధి) శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయ పరిధిలోని గృహ విజ్ఞాన శాస్త్ర విభాగం (హోమ్ సైన్స్ విభాగం) బెంగళూరు విశ్వవిద్యాలయ మైక్రోబయాలజీ, బయోటెక్నాలజీ & ఫుడ్ టెక్నాలజీ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో, 'న్యూట్రిషన్ సొసైటీ ఆఫ్ ఇండియా ,తిరుపతి చాప్టర్' భాగస్వామ్యంతో, PM-USHA MERU గ్రాంట్ సౌజన్యంతో రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు "సైన్స్, టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్‌లో పరిశోధన నవకల్పనలు" (RISTAM-2026) సోమవారం అత్యంత వైభవంగా ప్రారంభమైంది. ఈ అంతర్జాతీయ సదస్సుకు వియత్నం, ఈజిప్ట్, రోమ్, థాయిలాండ్ తదితర దేశాల నుంచి ప్రముఖ సైంటిస్టులు, విద్యావేత్తలు, ప్రతినిధులు విచ్చేశారు. రెండు రోజుల పాటు సాగే ఈ కాన్ఫరెన్స్‌లో దాదాపు 300 మందికి పైగా పరిశోధకులు, విద్యార్థులు తమ పరిశోధనా పత్రాలను సమర్పించనున్నారు.

శాస్త్ర, సాంకేతిక రంగాలలో ఆవిష్కరణలే దేశాభివృద్ధికి మూలం:

ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం గౌరవ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఉమా వెన్నం హాజరై ప్రసంగించారు. ఎం ఈ పి 2020 ప్రాధాన్యతలకు అనుగుణంగా విశ్వవిద్యాలయాలలో బహుళ-శాస్త్రీయ పరిశోధనలను, ఇన్నోవేషన్‌ను నిరంతరం ప్రోత్సహిస్తున్నామని, విద్యార్థుల ఉపాధి నైపుణ్యాలను పెంచడమే లక్ష్యమని తెలిపారు.ముఖ్యఅతిథి గా పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి , వైస్ ఛైర్మన్ ప్రొఫెసర్ ఎ. విజయ భాస్కర రావు మాట్లాడుతూ---పరిశోధనలు కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా సమాజానికి మేలు చేసే ఉత్పత్తులు, పేటెంట్లు , సాంకేతిక పరిష్కారాలుగా మారాలని పిలుపునిచ్చారు. ప్రైవేట్ మరియు పారిశ్రామిక నిధుల సద్వినియోగంతో విశ్వవిద్యాలయాలు-పరిశ్రమల మధ్య అనుసంధానాన్ని పెంచాలని సూచించారు. ప్రపంచ స్థాయి ప్రముఖుల ప్రసంగాలు:కార్యక్రమంలో యు ఎస్ ఏ ఫ్ ఏ ఓ (రోమ్) మాజీ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ డేనియల్ జాన్ గుస్టఫ్సన్ 'ది గ్రీన్ ఎకానమీ అండ్ ఇన్నోవేషన్' అనే అంశంపై కీనోట్ ప్రసంగం చేస్తూ, ఆహార భద్రత, సుస్థిర వ్యవసాయం, డిజిటల్ పరివర్తన యొక్క ప్రాముఖ్యతను వివరించారు. యు జి సి డిప్యూటీ సెక్రటరీ లెక్చినెంట్ కుమారదర్ వినోద్ సింగ్ యాదవ్ (రిటైర్డ్) 'సాంకేతిక రంగంలో వస్తున్న నూతన పోకడలు' పై, మైసూర్ సి ఎఫ్ టి ఆర్ ఐ. శాస్త్రవేత్త డాక్టర్ శృతి జోషి 'ఫుడ్ సైన్స్, న్యూట్రిషన్, బయోటెక్నాలజీ ఇన్నోవేషన్స్' పై, థాయిలాండ్ ప్రిన్స్ ఆఫ్ సాంగ్‌క్లా యూనివర్సిటీ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ మొంటిరా లీలాక్రియా ంగ్‌సక్ 'రాబిద్ధ నిర్మాణంలో పరిశోధనల పాత్ర' అనే అంశాలపై విశేష ప్రసంగాలు చేశారు. ఈ కార్యక్రమంలో బెంగళూరు విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ కె.టి. శాంతల (KAS), SPMVV రిజిస్ట్రార్ ప్రొఫెసర్ =. ఉషా, RISTAM-2026 కన్వీనర్స్ చైర్ ప్రొఫెసర్ వీ. రజని, గృహ విజ్ఞాన శాస్త్ర విభాగాధిపతి, కన్వీనర్ ప్రొఫెసర్ వీ. అరుణ, బెంగళూరు యూనివర్సిటీ కన్వీనర్ ప్రొఫెసర్ శ్రీప్రియ, కో-ఆర్డినేటర్ ప్రొఫెసర్ జ. వాణి, వివిధ విభాగాల అధ్యాపకులు, ఇతర విశ్వవిద్యా లయాల ప్రతినిధులు, పరిశోధక విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

దేశ నిర్మాణంలో ఎన్ఎస్ఎస్ పాత్ర కీలకం



అధ్యాపకులతో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఛైర్మన్ శ్రీహరిరావు

తిరుపతి (మహిళా వర్సిటీ), న్యూస్‌టుడే: దేశ నిర్మాణంలో ఎన్ఎస్ఎస్ పాత్ర కీలకంగా ఉంటుందని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా ఛైర్మన్ డా.దగ్గుమాటి శ్రీహరిరావు పేర్కొన్నారు. శ్రీపద్మావతి మహిళా వర్సిటీ ఎన్ఎస్ఎస్ బ్యూరో ఆధ్వర్యంలో సోమవారం ఎన్ఎస్ఎస్ దినోత్సవాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ సమాజసేవలో యువత భాగస్వామ్యం అవసరమని, స్వచ్ఛందంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ లలితకుమారి, ఇంజినీరింగ్ కళాశాల సంచాలకులు మల్లికార్జున, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ గంగాభవాని, ప్రోగ్రాం అధికారులు రుక్మిణి, పద్మ, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ సదస్సు వైభవంగా ప్రారంభం



తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్: శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయ గృహ విజ్ఞాన శాస్త్ర విభాగం, బెంగళూరు విశ్వవిద్యాలయ మైక్రోబయాలజీ, బయోటెక్నాలజీ అండ్ ఫుడ్ టెక్నాలజీ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో న్యూట్రిషన్ సొసైటీ ఆఫ్ ఇండియా తిరుపతి చాప్టర్ భాగస్వామ్యంతో పీఎం ఉష మీరు గ్రాంట్ సౌజన్యంతో రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు "సైన్స్, టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్‌లో పరిశోధన నవకల్పనలు" రిస్టమ్-2026 సోమవారం వైభవంగా ప్రారంభమైంది. వియత్నాం, ఈజిప్ట్, రోమ్, థాయిలాండ్ తదితర దేశాల నుంచి ప్రముఖ సైంటిస్టులు, విద్యావేత్తలు హాజరైన ఈ సదస్సులో దాదాపు 300 మందికి పైగా పరిశోధకులు తమ పరిశోధనా పత్రాలను సమర్పించనున్నారు.

పరిశోధనలే అభివృద్ధికి మూలం: వీసీ ఉమ

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పద్మావతి మహిళా వర్సిటీ వీసీ ప్రొఫెసర్ వి.ఉమ మాట్లాడుతూ ఎన్ ఈ పి 2020 ప్రాధాన్యతలకు అనుగుణంగా విశ్వవిద్యాలయాలలో బహుళ-శాస్త్రీయ పరిశోధనలు, ఇన్నోవేషన్‌ను ప్రోత్సహిస్తున్నామని, విద్యార్థుల ఉపాధి నైపుణ్యాలను పెంచడమే లక్ష్యమని తెలిపారు. ముఖ్య అతిథి పాల్గొన్న ఆంధ్ర భాస్కర రావు మాట్లాడుతూ పరిశోధనలు కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా సమాజానికి మేలు చేసే ఉత్పత్తులు, పేటెంట్లుగా మారాలని పిలుపునిచ్చారు. (రోమ్) మాజీ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డా.డేనియల్ జాన్ గుస్టఫ్సన్ 'ది గ్రీన్ ఎకానమీ అండ్ ఇన్నోవేషన్' పై కీనోట్ ప్రసంగం చేశారు. యుజిసి డిప్యూటీ సెక్రటరీ లెక్చినెంట్ కుమారదర్ వినోద్ సింగ్ యాదవ్, శాస్త్రవేత్త డా.శృతి జోషి, థాయిలాండ్ ప్రిన్స్ ఆఫ్ సాంగ్‌క్లా యూనివర్సిటీ వైస్ ప్రెసిడెంట్ డా.మొంటిరా లీలాక్రియాంగ్‌సక్ వివిధ అంశాలపై విశేష ప్రసంగాలు చేశారు.ఈ కార్యక్రమంలో బెంగళూరు యూనివర్సిటీ రిజిస్ట్రార్ కె.టి.శాంతల రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఆర్. ఉషా, కన్వీనర్స్ ఛైర్ ప్రొఫెసర్ ఎన్. రజని, కన్వీనర్ల ప్రొఫెసర్ ఎం.అరుణ, ప్రొఫెసర్ శ్రీప్రియ, కో-ఆర్డినేటర్ ప్రొఫెసర్ సి.వాణి పాల్గొన్నారు.


అవార్డులు అందుకున్న అధ్యాపకులు

తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్: శ్రీపద్మావతి మహిళా వర్సిటీలో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలకు ఎంపికైన నలుగురు అధ్యాపకులు శనివారం విజయవాడలో జరిగిన జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలలో సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ చేతుల మీదుగా పురస్కారాలను అందుకున్నారు. ఇందులో అనువర్తిత సూక్ష్మ జీవశాస్త్ర విభాగం ప్రొఫెసర్ సిహెచ్ఎం చండి కుమారు చిట్టూరి, గృహ విజ్ఞాన శాస్త్ర విభాగం నుంచి ప్రొఫెసర్ నల్ల నాగుల రజిని, సామాజిక సేవ విభాగం నుంచి ప్రొఫెసర్ ఐవీ లలిత కుమారి, ఆంగ్లభాష సాహితి విభాగం నుంచి నిర్మల ప్రొఫెసర్ వల్లేపు నిర్మల అన్నారు.









...టే ఆపేదెలా?

...ా భర్త వివాహేతర
...ర్చు పెడుతున్నాడు.
...ై వచ్చిన రాబ
...మైన హక్కు
...డి అస్తు
...ంరక్షణ
...రి

ప్రత్యేక దినాలు, లాంగ్ వీకెండ్‌లు... ఇలా ఏమొచ్చినా తిరుమల కొండ భక్తులతో కళకళలాడిపోతుంది. ఆ రద్దీని అదుపు చేయడం అంత సులువేమీ కాదు. ప్రమాదాలు చోటుచేసుకున్న సందర్భాలూ ఉన్నాయి. దానికి ఏవిధంగా పరిష్కారం కనుగొన్నారు అధికారి టి. శోభారాణి.

తిరుమల రద్దీకి ఏఐ పరిష్కారం!



గతంలో... వైకుంఠ ఏకాదశికి తిరుమల కొండపై శ్రీవారి దర్శనానికి చాలా మంది భక్తులు వచ్చారు. వాళ్లని నియంత్రించడం కష్టమై తోపులాట జరిగింది. దీంతో కొందరు భక్తులు ప్రాణాలు కోల్పోయారు. ఈ సమస్యను కొంతవరకైనా నియంత్రించాలనుకున్నారు శోభారాణి. తమ శ్రీ పద్మావతి మహిళా వర్సిటీ కమ్యూనికేషన్ అండ్ జర్నలిజం విభాగంలో అధ్యయనాలు చేసి, దీనిపై పరిశోధించి, ఏఐ ఆధారిత క్రౌడ్ మేనేజ్‌మెంట్ సాంకేతికతను రూపొందించారు. ఇది భక్తుల రద్దీని శాస్త్రీయంగా అంచనా వేసి, భక్తుల సమూహాల్లో అసాధారణ కదలికలు, రద్దీ పెరుగుదల వంటి అంశాలను గుర్తిస్తుంది.

ఈ ప్రాజెక్టులో భాగంగా భక్తుల రాకను రియల్‌టైంలో విశ్లేషించడాము. తరవాత సాంకేతికతను తీసుకొచ్చారు. ఇది సీసీటీవీ కెమెరాలు, డిజిటల్ అనలిటిక్స్, ఐవోటీ పరికరాలు, ఏఐ ఆధారిత అల్గారిథమ్‌లను సమన్వయం చేయడం ద్వారా భక్తుల కదలికలను నిరంతరం పర్యవేక్షిస్తుంది. క్యూలైన్లో ఏర్పడే అసాధారణ పరిస్థితులను గుర్తించి, సంబంధిత అధికారులను అప్రమత్తం చేయడంతోపాటు అవసరమైన దోట సిబ్బంది, భద్రతా బలగాలను మోహరించేలా చేస్తుంది. ప్రత్యేకంగా ప్రమోత్సవాలు, వైకుంఠ ఏకాదశి వంటి ముఖ్యమైన పర్వదినాల్లో... భారీగా జనాలు తరలి వచ్చే సందర్భాల్లో ఈ వ్యవస్థ కీలకంగా పనిచేస్తుంది. అత్యవసర పరిస్థితుల్లో వేగంగా స్పందించే దుకూ ఈ సాంకేతిక సహకరిస్తుంది అంటారాము. అంతేకాదు, క్రౌడ్ మేనేజ్‌మెంట్ ద్వారా భక్తుల సంఖ్యను అంచనా వేసి, అవసరమైన సిబ్బంది, భద్రతా ఏర్పాట్లు, రవాణా నిర్వహణ వంటివి ముందే ప్రణాళిక వేసుకోవచ్చు. దీనివల్ల భక్తులు వేచి ఉండే సమయం తగ్గడం



తోపాటు దర్శన ప్రక్రియ మరింత సౌకర్యవంతంగా మారే అవకాశం ఉంది.

ఆ లక్ష్యాలకు అనుగుణంగా

"దేశం విజన్ 2047 దిశగా అమలు చేస్తున్న నేపథ్యంలో ఆధ్యాత్మిక పర్యటక కేంద్రాల్లోనూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞాన వినియోగానికి ప్రాధాన్యం పెరుగుతోంది. ఏఐ, డిజిటల్ పరిజ్ఞానం, స్మార్ట్ పర్యవేక్షణ వ్యవస్థలతో భక్తులకు మెరుగైన సేవలు అందించొచ్చు. ఈ ప్రాజెక్టు నిర్వహణకు మా వర్సిటీ ప్రధాన మంత్రి ఉచ్చతర్ శిక్ష అభియాన్ (పీఎం- ఉష్) నిధుల నుంచి రూ. 5.61 లక్షలు అందించింది. తితిదే అధికారుల సహకారంతో త్వరలో ఇది ఆచరణలోకి రానుంది. ఈ సాంకేతికతకు ఇప్పటికే 'పేటెంటు హక్కునూ పొందా' అనే శోభారాణి ఏఐ పరిజ్ఞానాన్ని సమర్థంగా అందివ్వగలుగుతే తితిదే భవిష్యత్ స్మార్ట్ యాత్ర నిర్వహణలోనూ ఆదర్శంగా నిలిచే అవకాశం ఉందంటారు.

– గుడికోన కృష్ణకుమారి, తిరుపతి

వియత్నాంలో ఉన్నత విద్యావకాశాలు



కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ లే తూ మాక్

తిరుపతి (విశ్వవిద్యాలయాలు), సెప్టెంబరు 28(ఆంధ్రజ్యోతి): వియత్నాంలో ఉన్నత విద్యావకాశాలు మెండుగా ఉన్నాయని ఆ దేశంలోని హోచిమిన్ నేషనల్ అకాడమీ ఆఫ్ పాలిటిక్స్ ఫ్యాకల్టీ డాక్టర్ లే తూ మాక్ పేర్కొన్నారు. పద్మావతి మహిళా యూనివర్సిటీ జర్నలిజం విభాగంలో సోమవారం చేపట్టిన అవగాహన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. వియత్నాంలోని ఏఐ, బయోటెక్ రంగాల్లో విద్యావకాశాలు, స్కాలర్‌షిప్‌లు అందుబాటులో ఉన్నాయని, భారతీయ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థుల సందేహాలను ఆమె నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో పద్మావతి వర్సిటీ అంతర్జాతీయ వ్యవహారాల డీన్ ప్రొఫెసర్ విజయలక్ష్మి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



మహిళా వర్సిటీలో ఫార్మసీ డే



ర్యాలీలో పాల్గొన్న అధ్యాపకులు, విద్యార్థులు

తిరుపతి (విశ్వవిద్యాలయాలు), సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): పద్మావతి మహిళా యూనివర్సిటీలో ఫార్మసీ డేని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు వర్సిటీలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఫార్మసీ ప్రొఫెసర్ ఇందిరా ముజీబ్, అధ్యాపకులు, స్కాలర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

మెంటరింగ్, డెమో డే, పోస్టర్ ప్రదర్శన

తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ పద్మావతి మహిళా వర్సిటీ ఇన్‌స్టిట్యూషన్ ఇన్నోవేషన్ కౌన్సిల్ ఆధ్వర్యంలో హోమ్ సైన్స్ నర్సింగ్ విభాగాల సహకారంతో మెంటరింగ్, డెమో డే, ప్రదర్శన పోస్టర్ ప్రదర్శన సోమవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల్లో సృజనాత్మకత, నూతన ఆలోచనలు, ఆవిష్కరణలు, సమస్య పరిష్కార నైపుణ్యాలు, వ్యాపార ఆలోచనా విధానాన్ని ప్రోత్సహించే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా విద్యార్థులు రూపొందించిన వినూత్న ప్రాజెక్టులు, వర్కింగ్ మోడల్స్, పోస్టర్లను ప్రదర్శించారు. నిపుణులకు తమ ఆలోచనలను వివరించి, వాటి అభివృద్ధికి అవసరమైన సూచనలు, మార్గదర్శకాలు పొందారు. హోమ్ సైన్స్ విభాగాధిపతి ప్రొఫెసర్ ఎన్.రజని, అప్లైడ్ మైక్రోబయాలజీ ప్రొఫెసర్ పి.ఉమామహేశ్వరి దేవి, ఐఐసీ కన్వీనర్ ప్రొఫెసర్ చి.చండి కుమారి, డా.వి.బిందు, డా.జి.సిరీష నిపుణులుగా పాల్గొని విద్యార్థుల ప్రాజెక్టులను పరిశీలించి సూచనలు అందించారు. డా.డి.మాధవి, యు.సుహాసిని, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న నాటక ప్రదర్శన

తిరుపతి (మహిళా వర్సిటీ), న్యూస్‌టుడే: ప్రపంచ ఫార్మసిస్ట్ దినోత్సవం, జాతీయ ఫార్మాసిస్ట్ వారోత్సవాల్లో భాగంగా శ్రీ పద్మావతి మహిళా వర్సిటీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ టెక్నాలజీ ఆధ్వర్యంలో ఆదివారం ఫార్మసీ విభాగం విద్యార్థినులు నిర్వహించిన నాటక ప్రదర్శన ఆకట్టుకుంది. యాంటీబయాటిక్స్‌ను వైద్యుల సూచన లేకుండా అధికంగా వినియోగిస్తే కలిగే అనర్థాలు, యాంటీమైక్రోబియల్ రెసిస్టెన్స్‌ను వివరిస్తూ నాటకాన్ని ప్రదర్శించారు. వీసీఐ నోడల్ అధికారి ఆచార్య వై. ఇందిరాముజీబ్ ప్రారంభించారు. సహాయ ఆచార్యులు ఎం.కీర్తన, కె.సాయిశ్రుతి పాల్గొన్నారు.



నాటకాన్ని ప్రదర్శిస్తున్న విద్యార్థినులు

పరిశోధనలో ఓమిక్స్ కీలకం

తిరుపతి రూరల్ : ఆధునిక జీవశాస్త్ర పరిశోధనలో ఓమిక్స్, బయోఇన్ఫర్మాటిక్స్ కీలకమని నిపుణులు తెలిపారు. పద్మావతి మహిళా వర్సిటీలో నిర్వహిస్తున్న జాతీయ సదస్సులో భాగంగా శుక్రవారం ఓమిక్స్, బయోఇన్ఫర్మాటిక్స్, ఔషధ పంపిణీ, ఆధునిక చికిత్స విధానాలపై చర్చించారు. డాక్టర్ డీవై పాటిల్ విద్యాపీఠానికి చెందిన ప్రొఫెసర్ కేశవులు ఓమిక్స్ ప్రాధాన్యం వివరించారు. ప్రొఫెసర్ ఉమా మహేశ్వరిదేవి మాట్లాడుతూ వర్సిటీలోని ఓమిక్స్ ల్యాబొరేటరీలో ఇంటర్నేషిప్ అవకాశాలను వినియోగించుకోవాలని సూచించారు. తిరుపతికి చెందిన సైంటిస్ట్ డాక్టర్ అంబ్రిష్ సక్సేనా మాట్లాడుతూ ఓమిక్స్ విప్లవం.. జెనోమిక్స్ నుంచి స్పేషియల్ ఓమిక్స్ వరకు అనే అంశంపై ప్రసంగించారు. ఈ సదస్సులో 21 పరిశోధన ప్రదర్శనలు నిర్వహించారు. 11 ఆన్‌లైన్, 14 పోస్టర్ ప్రజెంటేషన్లలో పరిశోధన ఫలితాలను ప్రదర్శించారు. ప్రొఫెసర్ రంగరాజన్ నేతృత్వంలో వర్సిటీలోని పశుసంవర్ధక కేంద్రం, గ్రీన్‌హౌస్ కేంద్రం, ఓమిక్స్ ల్యాబొరేటరీలను సందర్శించారు.



మాట్లాడుతున్న ప్రొఫెసర్ ఉమామహేశ్వరి

ఎస్‌పీఎంవీపీలో ఐ బీటెక్ విద్యార్థుల ఓరియంటేషన్



తిరుపతి, సెప్టెంబర్ 7 (కురుక్షేత్రం ప్రతినిధి): శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో 2026--2030 బ్యాచ్‌కు చెందిన ఐ బీటెక్ విద్యార్థుల కోసం ఓరియంటేషన్ కార్యక్రమాన్ని ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ పాఠశాల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉపకులపతి ప్రొఫెసర్ వి. ఉమా మాట్లాడుతూ విద్యార్థులు నిర్ణయ సామర్థ్యం, సమస్య పరిష్కార నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఆర్. ఉషా క్రమశిక్షణ ప్రాధాన్యతను వివరించారు. డైరెక్టర్ ప్రొఫెసర్ పి. మల్లికార్జున విద్యార్థులకు కోర్సు పాఠ్య ప్రణాళికను వివరించారు. వివిధ విభాగాల అధ్యాపకులు విద్యార్థులకు విద్య, హాస్టల్, పరీక్షలు, గ్రంథాలయం, ప్లేస్‌మెంట్, ఎన్ఎస్ఎస్, సాంస్కృతిక కార్యక్రమాలు, ఆరోగ్యం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. మూడు వారాల ఇండక్షన్ కార్యక్రమం అనంతరం ఈ ఓరియంటేషన్ నిర్వహించారు.

ఇంక్యుబేటర్లతో ప్రాంతీయ స్టార్టప్‌లకు అవకాశాలు



తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్: ప్రాంతీయ స్థాయిలో ఇంక్యుబేటర్లను బలోపేతం చేయడం ద్వారానే టైర్-2, టైర్-3 నగరాల్లోని స్టార్టప్‌లకు జాతీయ మార్కెట్ అవకాశాలు లభిస్తాయని నిపుణులు పేర్కొన్నారు. పద్మావతి మహిళా వర్సిటీ లోని ఇన్‌స్టిట్యూషన్స్ ఇన్నోవేషన్ కౌన్సిల్ ఆధ్వర్యంలో కమ్యూనికేషన్, జర్నలిజం, బయోసైన్సెస్, సెరికల్చర్ విభాగాల సహకారంతో ప్రాంతీయ, జాతీయ స్టార్టప్ ఎకోసిస్టమ్ ఎనేబ్లర్లతో ప్యానెల్ చర్చ నిర్వహించారు. బయోసైన్సెస్ సెమినార్ హాల్‌లో శనివారం జరిగిన కార్యక్రమంలో స్టార్టప్ ఎకోసిస్టమ్, ఇన్నోవేషన్, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్, ఇంక్యుబేషన్, మార్కెట్ యాక్సెస్ వంటి అంశాలపై చర్చ జరిగింది. ఈకార్యక్రమానికి సైబయోమిక్స్ టెక్నాలజీస్ వ్యవస్థాపకులు డా.కె.శ్వేతా కుమారి, కోడాన్ టెక్నాలజీస్ సీఈఓ మన్సూర్ అలీ ఎన్ వ్యక్తులుగా హాజరై స్టార్టప్ విజయానికి కేవలం నిధులే కాదు, మెంటార్‌షిప్, మార్కెట్ యాక్సెస్, ప్రతిభావంతులైన మానవ వనరులు కూడా కీలకమని ప్యానెలిస్టులు వివరించారు. కార్యక్రమానికి మహిళా వర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వి.ఉమ చీఫ్ ప్యాట్రన్‌గా, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఆర్.ఉష ప్యాట్రన్‌గా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఐఐసీ వైస్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ ఆర్. నాగరాజు, ప్రొఫెసర్ ఎం కుమారి, ప్రొఫెసర్ టి.శోభారాణి, డా.కె.హరిప్రియ విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రపంచ అల్జీమర్స్ డే సందర్భంగా సైకాలజీ విభాగం ఆధ్వర్యంలో సైకాలజికల్ టెస్ట్ ఎగ్జిబిషన్





తిరుపతి, సెప్టెంబర్ 22 (కురుక్షేత్రం ప్రతినిధి) శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం తిరుపతిలోని సైకాలజీ విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ అల్జీమర్స్ డే సందర్భంగా సెప్టెంబర్ 21, 22 తేదీలలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జ్ఞాపకశక్తి, అభ్యసనం, మేధస్సు, శ్రద్ధ, ఏకాగ్రత ఇతర జ్ఞానాత్మక ప్రక్రియలకు సంబంధించిన వివిధ సైకాలజికల్ టెస్టులు మరియు ప్రయోగాలతో ఎగ్జిబిషన్ నిర్వహించారు. విద్యార్థులు వివిధ మానసిక పరీక్షలు, ప్రయోగాలను ప్రదర్శించి, వాటి ప్రాముఖ్యతను సందర్శకులకు వివరించారు. అల్జీమర్స్ వ్యాధి, జ్ఞాపకశక్తి వృద్ధాప్యంలో చోటుచేసుకునే జ్ఞానాత్మక మార్పులపై అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యంగా నిలిచింది. సైకాలజికల్ అసెస్‌మెంట్‌లో ఉపయోగించే వివిధ పరీక్షలను ప్రాక్టికల్‌గా తెలుసుకునే అవకాశం ఈ ప్రదర్శన ద్వారా కలిగింది. విశ్వవిద్యాలయంలోని వివిధ విభాగాలకు చెందిన అధ్యాపకులు మరియు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని, ప్రదర్శనను సందర్శించారు. సైకాలజీ విద్యార్థులు నిర్వహించిన ఈ ప్రదర్శన అందరికీ ఆసక్తికరంగా, విజ్ఞానదాయకంగా నిలిచింది. ప్రపంచ అల్జీమర్స్ డే సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమం ద్వారా జ్ఞాపకశక్తి జ్ఞానాత్మక ఆరోగ్యం పట్ల అవగాహన పెంపొందించడంలో సైకాలజీ విభాగం తన వంతు కృషి చేసింది.

సమాజానికి ఉపయోగపడే పరిశోధనలు రావాలి

తిరుపతి(మహిళా వర్సిటీ), న్యూస్‌టుడే: పరిశోధనలు కేవలం పుస్తకాలు, పరిశోధనా పత్రాలకే పరిమితం కాకుండా సమానికి ఉపయోగపడే ఉత్పత్తులు, పేటెంట్లు, సాంకేతిక పరిష్కారాలుగా మారాలని ఏపీ హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ ఛైర్మన్ ఎస్.విజయభాస్కరరావు పేర్కొన్నారు. శ్రీ పద్మావతి మహిళా వర్సిటీ గృహ విజ్ఞానశాస్త్ర విభాగం, బెంగళూరు వర్సిటీ మైక్రోబయాలజీ, బయోటెక్నాలజీ అండ్ ఫుడ్ టెక్నాలజీ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో ఎన్ఎస్ఐ తిరుపతి చాప్టర్ భాగస్వామ్యంతో పీఎం ఉష మీరు గ్రాంట్ సహకారంతో 'రీసెర్చ్ ఇన్నోవేషన్స్ ఇన్ సైన్స్-టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్' అంశంపై నిర్వహిస్తున్న రెండురోజుల సదస్సు సోమవారం ప్రారంభమైంది. మహిళా వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య ఆర్.ఉష, బెంగళూరు వర్సిటీ రిజిస్ట్రార్ శాంతల, రోమ్ మాజీ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డేనియల్‌జాన్‌గు స్టాఫ్సన్, యూజీసీ డిప్యూటీ సెక్రటరీ లెఫ్టినెంట్ కమాండర్ వినోద్‌సింగ్ యాదవ్, మైసూరు శాస్త్రవేత్త శ్రుతిజోషి ప్రసంగించారు.

సమస్యకు ఆత్మహత్య పరిష్కారం కాదు



పద్మావతి మహిళా యూనివర్సిటీలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

తిరుపతి (విశ్వవిద్యాలయాలు), సెప్టెంబరు 23(ఆంధ్రజ్యోతి): మనిషికి నిత్య జీవితంలో ఎదురయ్యే సమస్యలకు ఆత్మహత్య ఎట్టి పరిస్థితుల్లో సరైన పరిష్కారం కాదని పద్మావతి మహిళా యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ ప్రొఫెసర్ లలితకుమారి పేర్కొన్నారు. ఆత్మహత్యల నివారణపై అవగాహన కార్యక్రమంలో భాగంగా యూనివర్సిటీలో బుధవారం నిర్వహించిన ర్యాలీలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఉద్వేగ, ఒత్తిడి సమయంలో ఎలాంటి నిర్ణయం తీసుకోకూడదని సూచించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ అనిత మాట్లాడుతూ ఆత్మహత్యకు పాల్పడి జీవిత కాలం తల్లిదండ్రులకు మనోవేదన మిగల్చవద్దని కోరారు. నర్సింగ్ విభాగ ప్రిన్సిపాల్ గంగాభవాని మాట్లాడుతూ ప్రతి సమస్యకు కాలక్రమంలో తగిన పరిష్కారం లభిస్తుందన్నారు. జీవితంలో రాణించడానికి అన్ని రకాల ఆటుపోట్లను ఆత్మస్థైర్యంతో ఎదుర్కోవాలని సూచించారు. ఆత్మహత్యలకు పాల్పడకుండా సామాన్య ప్రజల్లో విద్యావంతులు అవగాహన కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రదర్శన ద్వారా ఈవెంట్ మేనేజ్‌మెంట్ నైపుణ్యాలు

తిరుపతి, సెప్టెంబర్ 10(ప్రభాతవార్త):



పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో ఎక్స్‌టర్నల్ ఎలెక్టివ్‌గా ఈవెంట్ మేనేజ్‌మెంట్ కోర్సును అభ్యసిస్తున్న విద్యార్థులు తమ ప్రాక్టికల్‌లో భాగంగా గురువారం ఒక ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్రెయిన్ గేమ్స్, వినోదాత్మక ఆటలు, హ్యాండ్‌మేడ్ వస్తువులు, ఫోటో బూత్, మెహందీ, ఫుడ్ స్టాల్ వంటి వివిధ ఆకర్షణీయ కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు తరగతి గదిలో నేర్చుకున్న ఈవెంట్ మేనేజ్‌మెంట్ అంశాలను ఆచరణాత్మకంగా అమలు చేసే అవకాశం పొందారు. మైక్రోబయాలజీ, బయోకెమిస్ట్రీ, బయోటెక్నాలజీ, ఇంగ్లిష్, మ్యాథమెటిక్స్, సోషల్ వర్క్, సైకాలజీ తదితర విభాగాలకు చెందిన విద్యార్థులు ఈ కార్యక్రమం నిర్వహణలో పాల్గొన్నారు. ప్రతి కార్యక్రమానికి ప్రత్యేకంగా సమన్వయకర్తలు విద్యార్థి బృందాలను ఏర్పాటు చేసి, ప్రణాళిక, సమన్వయం, బృందపని, కమ్యూనికేషన్, సమయ నిర్వహణ, స్టాల్ నిర్వహణ, ప్రేక్షకులతో అనుసంధానం వంటి నైపుణ్యాలను విద్యార్థులు ఆచరణాత్మకంగా అభ్యసించారు. సాయి కృష్ణ మోహన కొండ్ర, సుహానా సుల్తానా, ప్రసన్న గొంగట్టి ఈ కార్యక్రమానికి మొత్తం సమన్వయకర్తలుగా వ్యవహరించి, వివిధ కార్యక్రమాలకు సంబంధించిన బృందాలను సమన్వయం చేస్తూ మొత్తం కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. వివిధ విభాగాలకు చెందిన విద్యార్థులు కలిసి పనిచేయడం ద్వారా నాయకత్వం, సృజనాత్మకత, సంస్థాగత నైపుణ్యాలు, బృంద స్ఫూర్తి వంటి అనేక నైపుణ్యాలను అభివృద్ధి చేసుకునే అవకాశం లభించింది.



గోడప్రతులు ఆవిష్కరిస్తున్న విజయభాస్కరరావు, వీసీ ఉమ, తదితరులు

అంతర్జాతీయ సూక్ష్మజీవుల దినోత్సవం

తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్: పద్మావతి మహిళా వర్సిటీలో అంతర్జాతీయ సూక్ష్మజీవులు దినోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అప్లైడ్ మైక్రోబయాలజీ విభాగం-సూక్ష్మవీక్షణ విద్యార్థి విభాగం, మైక్రోబయాలజిస్ట్స్ సొసైటీ, ఇండియా సహకారంతో "చిన్న సూక్ష్మజీవులు - గొప్ప ప్రభావం" అనే ఇతివృత్తంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఇందులో భాగంగా "సూక్ష్మజీవ ప్రపంచం-చిన్న సూక్ష్మజీవులు, గొప్ప ప్రభావం" అంశంపై రంగోలి పోటీలు నిర్వహించారు. అప్లైడ్ మైక్రోబయాలజీతో పాటు ఇతర విభాగాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని రంగురంగుల నృజనాత్మక రంగోలిల ద్వారా సూక్ష్మజీవుల ప్రాముఖ్యతను ప్రదర్శించారు. ఆ విభాగాధిపతి ప్రొఫెసర్ పి.నువర్ణలతా దేవి ప్రారంభించి, మానవ జీవితం, పర్యావరణం, వ్యవసాయం, ఆహార పరిశ్రమ, వైద్య రంగాలలో సూక్ష్మజీవుల ప్రాధాన్యతను వివరించారు. సూక్ష్మజీవుల వల్ల కలిగే వ్యాధుల నివారణకు పరిశుభ్రత, ఆరోగ్య పరిరక్షణ ఆవశ్యకతను తెలిపారు. ఎంబిఎన్ఐ మాజీ రాష్ట్ర అధ్యక్షురాలు ప్రొఫెసర్ చండి కుమారి మాట్లాడుతూ మానవ సంక్షేమం, పర్యావరణ పరిరక్షణ, బయోటెక్నాలజీ, ఆహార ఉత్పత్తి, వైద్య రంగాలలో సూక్ష్మజీవులు అందిస్తున్న సేవలను వివరించారు. పరిమాణంలో చిన్నవైనా మానవ జీవితంపై వాటి ప్రభావం విస్తృతమైనదని పేర్కొన్నారు. ప్రొఫెసర్ ఉమా మహేశ్వరి, ప్రొఫెసర్ జయ మాధురి తదితర అధ్యాపకులు పాల్గొన్నారు. ఎంబిఎన్ఐ విద్యార్థి విభాగం అధ్యక్షురాలు సాయి భార్గవి, కోశాధికారి గీత, కార్యదర్శి సుస్రోనియా పాల్గొన్నారు.



ఫంగల్ ఇన్ఫెక్షన్లకు.. నానో చెక్



శ్రీవిద్య

తిరుపతి (మహిళా వర్సిటీ), న్యూస్‌టుడే: ప్రపంచవ్యాప్తంగా ఊపిరితిత్తుల ఫంగల్ ఇన్‌ఫెక్షన్లు, ఆస్పర్‌జిలోసిస్, మ్యూకర్ మైకోసిస్ వంటి వ్యాధులు తీవ్రమైన ఆరోగ్య సవాళ్లుగా మారుతున్నాయి. కొవిడ్ అనంతరం రోగనిరోధక శక్తి తగ్గిన వారిలో ఇవి మరింతగా పెరుగుతున్నాయి. ఈనేపథ్యంలో శ్రీపద్మావతి మహిళా వర్సిటీ ఫార్మసీ విభాగం పరిశోధక విద్యార్థిని పి.శ్రీవిద్య, ఆచార్య ఇందిరాముజిబ్ మార్గదర్శకత్వంలో వాటి చికిత్స కోసం నానోసాంకేతిక ఆధారిత పల్మనరీ డ్రగ్ డెలివరీ వ్యవస్థపై విస్తృత పరిశోధన చేసి పేటెంట్ సాధించారు. తన పరిశోధన తీరు, ఉపయోగాలను ఆమె 'న్యూస్‌టుడే'కు వివరించారు.

✦ ప్రస్తుతం ఫంగల్ ఇన్‌ఫెక్షన్ల చికిత్సకు ఉపయోగించే మందులను ప్రధానంగా నోటిద్వారా లేదా సిరల ద్వారా అందిస్తున్నారు. ఈ విధానాల్లో మందులు తగిన మోతాదులో ఊపిరితిత్తుల్లోని లోతైన భాగాలకు చేరకపోవడంతో వ్యాధి త్వరగా నయం కావడం లేదు. చికిత్సకాలం సైతం పెరుగుతోంది. దీనికి పరిష్కారంగా నేను చేసిన పరిశోధనలో ఇన్హలేషన్ ఆధారిత పల్మనరీ డ్రగ్ డెలివరీ విధానాన్ని అభివృద్ధి చేశా.

నూతన సాంకేతికతతో...

ఈ పరిశోధనలో నానో సాంకేతికత కీలకపాత్ర పోషించింది. నానో పార్టికల్స్ ఆధారిత ఔషధ వ్యవస్థలను రూపొందించి తద్వారా ఇన్‌ఫెక్షన్ ఉన్న ప్రాంతానికి అధిక మోతాదులో ఔషధం చేరేలా చేయడం. ఫలితంగా తక్కువ మోతాదుతోనే మెరుగైన చికిత్సా ఫలితాలు వచ్చాయి. ఈ పరిశోధనను మొదటగా ఎలుకలపై ప్రయోగించా. అనంతరం పరిశోధనా ఫలితాలు ప్రముఖ అంతర్జాతీయ జర్నళ్లలో ప్రచురితమయ్యాయి. పలు అంతర్జాతీయ సదస్సుల్లో పత్ర సమర్పణలు చేశా. పేటెంటు హక్కును సాధించా. యాంటీ ఫంగల్ ఔషధాలను నానోక్యారియర్ వ్యవస్థల ద్వారా పల్మనరీ మార్గంలో అందించే విధానాన్ని అభివృద్ధి చేశా. ఈ రంగంలో ఇప్పటి వరకు పరిశోధనలు పరిమితంగా ఉండటంతో నా పరిశోధన కొత్త అవకాశాలకు మార్గం చూపుతుంది. తక్కువ దుష్ప్రభావంతో మెరుగైన చికిత్స అందించడంతోపాటు రోగుల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే అవకాశం ఉంది.

అంతరశాస్త్ర పరిశోధనతో సరికొత్త ఆవిష్కరణలు



హాజరైన డాక్టర్ రామకృష్ణారావు, పరిశోధన విద్యార్థులు, అధ్యాపకులు

తిరుపతి రూరల్: అంతరశాస్త్ర పరిశోధనతో జీవశాస్త్ర రంగంలో సరికొత్త ఆవిష్కరణలకు అవకాశం ఉంటుందని పలువురు వక్తలు పేర్కొన్నారు. శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో మూడు రోజులుగా నిర్వహించిన 'అంతరశాస్త్ర జీవశాస్త్ర పరిశోధనను ప్రోత్సహించడం ఓమిక్స్, జంతు నమూనాలు, గ్రీన్ హౌస్ సాంకేతికతల ఏకీకరణ' జాతీయ సదస్సు శనివారం ముగిసింది. చివరి రోజు యోగి వేమన విశ్వవిద్యాలయం వృక్షశాస్త్ర ప్రొఫెసర్ ఎ.మధుసూదనరెడ్డి ముఖ్యతిథిగా హాజరై 'తూర్పు కనుమల్లో స్థానిక, అంతరించిపోతున్న మొక్కల వ్యాప్తి-పరిరక్షణకు వినూత్న విధానాలు' అన్న అంశంపై మాట్లాడారు. విశ్వవిద్యాలయ గ్రీన్‌హౌస్‌లో హైడ్రోపోనిక్స్, స్థానిక మొక్కల పెంపకంపై ప్రత్యక్ష శిక్షణ ఇచ్చారు. సదస్సు కన్వీనర్ ప్రొఫెసర్ డి.ఎం.మమత పరిశోధనా ప్రాజెక్టేషన్లు, శిక్షణా కార్యక్రమాలను వివరించారు. చివరగా ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం జిల్లా వ్యవసాయ సలహా, సాంకేతిక బదిలీ కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎ.రామకృష్ణారావు మాట్లాడారు. తర్వాత ఉత్తమ పోస్టర్, ఓరల్ ప్రాజెంటేషన్లకు బహుమతులు అందజేశారు. ప్రాజెక్టు కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఎ.శ్రీదేవి, టీమ్ లీడర్లు ప్రొఫెసర్ రజిత, ప్రొఫెసర్ పి.ఉమామహేశ్వరిదేవి, ప్రొఫెసర్ పి.జ్యోత్స్న పాల్గొన్నారు.

స్వచ్ఛతతోనే స్వర్ణాంధ్ర సాధ్యం



తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్: స్వచ్ఛతతోనే స్వర్ణాంధ్ర సాధ్యమని, ఆ దిశగా ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించి స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ కు కంకణ బద్ధులు కావాలని మహిళా వర్సిటీ అధికారులు పిలుపునిచ్చారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు పద్మావతి మహిళా వర్సిటీలో స్వచ్ఛంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ ప్రాంగణంలో పరిశుభ్రత పచ్చదనం కార్యక్రమాలను చేపట్టారు.విద్యార్థులు, అధ్యాపకులతో "స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర" ప్రతిజ్ఞ చేయించారు. వ్యక్తిగత పరిశుభ్రత, పారిశుధ్యం, వ్యర్థాల వేరు చేయడం, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారులు, విద్యార్థులు, అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

Published by: Central Networking Facility (CNF), Sri Padmavati Mahila Visvavidyalayam (Women's University), Tirupati-517502